www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

**విలేకరులు కావలెను:**



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 67 | ఆదివారం | 29, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



- మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు
- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయం నుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర
- భారీ సంఖ్యలో హాజరైన అభిమానులు
- నివాళులర్పించిన భూటాన్ రాజు వాంగ్‌చుక్, మారిషస్ విదేశాంగ మంత్రి ధనుంజయ్ రాంపూర్
- రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని తదితరుల సమక్షంలో అంతిమ సంస్కారాలు
- చితికి నిప్పంటించిన పెద్ద కుమార్తె ఉపీందర్
- 'స్మారక స్థలం'పై వివాదం
- మన్మోహన్‌ను మోడీ ప్రభుత్వం అవమానించిందని రాహుల్ ఆరోపణ
- కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని బిజెపి నిరసన
- స్థలం కేటాయిస్తాం: హెూం శాఖ



# ఇక సెలవు..

**న్యూఢిల్లీ,డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. దిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్

మిగతా 2లో..




## మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

- ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను శనివారం ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్రనేత



## బడుగుల గళం పీజేఆర్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి

**హైదరాబాద్,డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):** పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్ధన్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.

## 30న అసెంబ్లీ భేటీ

- మన్మోహన్‌కు నివాళి కోసం 30న ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ

మిగతా 2లో..

## 200 ఎకరాల ప్రభుత్వభూమిని రక్షించాం

- 27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం
- ఓఆర్ఆర్ వరకు హైడ్రా పరిధి
- 2025లో జియో ఫెన్సింగ్ సర్వే
- త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్
- మీడియాతో హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. ఓఆర్ ఆర్ వరకు హైడ్రా పరిధి

మిగతా 2లో..




## మా నాన్నను కాంగ్రెస్ అగౌరవపర్చింది

- సిడబ్ల్యూసిలో సంతాపం తెలపనే లేదు
- దివంగత ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్ఠా ముఖర్జీ
- ఎక్స్ వేదికగా సూటిగా ప్రశ్నలు
- పివికి జరిగిన అవమానాన్ని మాత్రం ప్రశ్నించేదెవరు?

**న్యూఢిల్లీ,డిసెంబర్27(వార్త వేదిక సూర్య):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల సమయంలో కాంగ్రెస్ పార్టీలో వివాదం చెలరేగింది. తన తండ్రి, మాజీ రాష్ట్రపతి

మిగతా 2లో..



## తెలుగు భాషను కాపాడుకుందాం..

- తెలుగు భాష ఔన్నత్యం కోసం కృషి చేద్దాం
- భాషా,సంస్కృతులను పరిరక్షించుకోవాల్సిందే
- ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో జస్టిస్ ఎన్వీరమణ పిలుపు

**విజయవాడ,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** 'తెలుగు భాషను కాపాడుకుందాం. ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో ఐక్యత చాటేందుకు నలుమూలల నుంచి విజయవాడకు తరలివచ్చిన

మిగతా 2లో..



## తెలంగాణ నేతల సిఫార్సులకు నో

- ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న ఇవో

**తిరుమల,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ లీడర్ల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించి



వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయ నాయకుల సిఫారసు లేఖల స్వీకరణపై టీటీడీ ఈవో శ్యామల రావు కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల


మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్ చేయండి**

## సంక్రాంతి నుంచి రైతు భరోసా..

- సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం
- రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తింపు
- రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయశాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం' అని మంత్రి తెలిపారు. రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే



మిగతా 2లో..

## ఫార్ములా ఈ-రేసు కేసు కెటిఆర్‌కు ఈడీ నోటీసులు

**హైదరాబాద్,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** ఫార్ములా ఈ-రేసు కేసులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు.

మిగతా 2లో..






## ప్రతి పని విశ్వకర్మలతోనే..

- తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం
- అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటెల రాజేందర్

**హైదరాబాద్,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** దేశంలో వ్యవసాయం, దుస్తులు ఆఖరికి ఇల్లు కావాలన్నా.. జీవించడానికి కావాల్సిన ప్రతి ప్రధాన పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభను అధ్యక్షుడు కౌలె జగన్నాథం అధ్యక్షతన కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీకి గుజరాత్ రాష్ట్రంలో అత్యంత సన్నిహితంగా ఉన్న వర్గాలు విశ్వకర్మలేనన్నారు. విశ్వకర్మల ఆర్థికాభివృద్ధి కోసం ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

రాష్ట్రంలో 25లక్షల జనాభ కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన 5ఎకరాల స్థలంలో రూ.200కోట్లతో అన్ని వసతులతో విశ్వకర్మ భవనాన్ని నిర్మించిం

మిగతా 2లో..

## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

- ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
- యువతకు హరీష్ రావు పిలుపు
- మెజ్‌ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో



హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పానని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జీలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జీలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జీలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రతి పని విశ్వకర్మలతోనే..

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జ యంతి సందర్భంగా ప్రతిభకనబర్చిన విశ్వకర్మ చేతి వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, పవన్‌కుమార్, విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షుడు చెడ్డిలాల్‌శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దినేష్ బాయ్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఎంఎం శర్మ, నాయకులు మనోరంజన్, రాజశేఖర్, కృష్ణగంజ్, సూర్యనారాయణ, గులాబ్‌శర్మ, చెన్నయ్యచారి, లింగాచారి, మురళీధర్‌చారి పాల్గొన్నారు.

### ఫార్ములా ఈ-రేసు కేసు

## కెటిఆర్‌కు ఈడీ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది.

## 30న అసెంబ్లీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించనుంది. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.

## మా నాన్నను కాంగ్రెస్ అగౌరవపర్చింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రణబ్ ముఖర్జీని కాంగ్రెస్ పార్టీ సరిగ్గా గౌరవించలేదని, ఆయన విషయంలో తీరని అన్యాయం చేశారని శర్మిష్ఠా ముఖర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నిజానికి పివిని అధికారంలో ఉండి కాంగ్రెస్ నిరాదరించింది. మరణిస్తే మర్యాదలు పాటించలేదు. కాంగ్రెస్ కార్యాలయం ముందునుంచే పివి భౌతిక కాయాన్ని పంపించివేశారు. ఓ రకంగా చెప్పాలంటే అత్యంత నీచంగా అగౌరవపర్చిన తీరుచరిత్ర ఎన్నటికీ మరువదు. కానీ అధికారంలో ఉన్న బిజెపి మాత్రం అటు ప్రణబ్ ముఖర్జీని, ఇప్పుడు మన్మోహన్ సింగ్‌లను సమున్నతస్థాయిలో గౌరవించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు శనివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించడమే కాదు... రాష్ట్రపతి, ప్రధాని, మంత్రులు, ఉపరాష్ట్రపతి, స్పీకర్ అంతా హాజరౌ గౌరవాన్ని చాటుకున్నారు. ఏఐసీసీ ఆఫీస్ నుంచి నిగమ్ బోధ్ వరకు మాజీ ప్రధాని అంతిమయాత్ర జరిగింది. అనంతరం అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఆ ప్రదేశంలోనే స్మారకం నిర్మించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కానీ తన తండ్రి విషయంలో కాంగ్రెస్ నేతలు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రణబ్ ముఖర్జీ కూతురు షర్మిష్ట ఆరోపించారు. మన్మోహన్ విషయంలో చూపిన శ్రద్ధ, ప్రేమ, గౌరవం తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ ఎందుకు చూపలేదని శర్మిష్ఠా ముఖర్జీ ప్రశ్నించారు. తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ చనిపోతే కనీసం సీడబ్ల్యూసీ (అచిఅ) సమావేశం కూడా నిర్వహించకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసిన ప్రణబ్ ముఖర్జీ అనంతరం దేశానికి రాష్ట్రపతిగా సేవలు చేసినా ప్రయోజనం లేకపోయిందని మండిపడ్డారు. ప్రణబ్ ముఖర్జీకి నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి అధికారికంగా నివాళులు ఎందుకు అర్పించలేదని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ప్రణబ్ ముఖర్జీ 2020లో మరణించారు. ఆ సమయంలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించకపోవడంపై శర్మిష్ఠా ముఖర్జీ పలు విషయాలు లేవనెత్తారు. నివాళి అర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ ఎందుకు నిర్వహించలేదని అడిగితే.. రాష్ట్రపతిగా చేసిన వారికి అలా చేయరని చెప్పి తనను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతులకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి సంతాపం తెలిసేపే ఆ సంప్రదాయం పాటించడం లేదని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత తనకు చెప్పారని తెలిపారు. కానీ తన తండ్రి డైరీని చదివితే అది నిజం కాదని తెలిసిందని... గతంలో రాష్ట్రపతి కెఆర్ నారాయణన్‌కు నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ నిర్వహించినట్లు అందులో ఉందన్నారు. కనీసం శర్మిష్ట చిన్న విషయానికే ఆవేదన చెందారు. కానీ పివి విషయంలో కాంగ్రెస్ చేసిన దుర్మార్గానికి చరిత్ర ఎన్నటికీ క్షమించదు. చీమూ నెత్తురు ఉన్న ప్రజలు ఈ విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటారు. పివి అంత్యక్రియలు హస్తినలో నిర్వహించకుండా అత్యంత అగౌరవంగా ఆయన భౌతిక కాయాన్ని హైదరాబాద్‌కు పంపించిన వైనం దేశ ప్రజలు నేటికీ మరచి పోలేదు.





# ఇక సెలవు..

(మొదటి పేజీ తరువాయి)

నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళు లర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు.

మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.



# మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు. అయితే కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శుక్రవారం ఉదయం సింగ్ కుటుంబాన్ని సంప్రదించిన పిమ్మట స్మారకచిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించవలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు. దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు. 'దేశ మహోన్నత పుత్రునికి, ఆయనకు గర్వకారణమైన సమాజానికి ప్రభుత్వం మన్నన చూపి ఉండవలసింది అని రాహుల్ అన్నారు. ప్రధానిగా సింగ్ హయాంలో భారత్ ఆర్థిక అగ్ర రాజ్యం అయిందని, ఆయన విధానాలకు ఇప్పటికీ దేశంలోని నిరుపేదలు, వెనుకబడిన తరగతుల మద్దతు లభిస్తోందని రాహుల్ గుర్తు చేశారు. కాగా, కాంగ్రెస్ లోక్‌సభ విప్ మాణిక్కం ఠాగూర్ 2016లో మాజీ ప్రధాని ఎబి వాజ్‌పేయి అంత్యక్రియల ఫుటేజ్‌ను పంచుకుంటూ, 'ఆ విధంగా ప్రవర్తించడం ఎంతో బాధిస్తోంది' అని అన్నారు. ప్రజల ఒత్తిడితోనే బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఒక స్మారకచిహ్నం నిర్మించాలనే ఆలోచన ఉన్నట్లు ప్రకటించిందని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ ఆరోపించారు.

# సంక్రాంతి నుంచి రైతు భరోసా..

(మొదటి పేజీ తరువాయి)

అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివా లయంలో రీమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందీ వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు.

పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్‌ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నా వర్సిటీలో విద్యార్థిపై అత్యాచారం

### మహిళా పోలీస్ అధికారితో సిట్ ఏర్పటు

### తమిళనాడు ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టు ఆదేశం

**చెన్నై,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై జరిగిన అత్యాచారం ఘటనపై దర్యాప్తు కోసం మహిళా పోలీస్ అధికారిణులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని మద్రాస్ హైకోర్టు పేర్కొంది. అలాగే బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని శనివారం ఆదేశించింది. తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగింది. బాధితురాలి ఫిర్యాదుతో ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యార్థి సంఘాలతోపాటు ప్రతిపక్షాలు ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాగా, ఈ కేసు దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి బదిలీ చేయాలంటూ మద్రాస్ హైకోర్టు పిటిషన్ దాఖలైంది. జస్టిస్ ఎస్ఎం సుబ్రమణ్యం, జస్టిస్ వీ లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై శనివారం విచారణ జరిపింది. కేసు దర్యాప్తు కోసం ముగ్గురు మహిళా ఐపీఎస్ అధికారిణులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేయాలని కోర్టు పేర్కొంది.



# బొకేల బదులు.. పుస్తకాలు ఇవ్వండి

### బుక్ ఫెయిర్‌ను సందర్శించిన గవర్నర్

**హైదరాబాద్,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలకు బదులుగా పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించి మాట్లాడారు. 'పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉంది. నిరక్షరాస్యుల కోసం ఆడియో బుక్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. పుస్తకాలను నమిలి మింగేయాలనేంత క్షుణ్ణంగా చదవాలి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంప్రదాయబద్ధంగా పుస్తకాల్ని ప్రమోట్ చేస్తోంది. మానవ నాగరికత వర్ధిల్లినంతకాలం పుస్తకాలు ఉంటాయి. ఈ-బుక్స్ కంటే పుస్తకాల్లోనే మజా ఉంటుంది. రచయితతో డైరెక్ట్‌గా మాట్లాడుతున్నట్టు ఉంటుంది. విశ్వం గురించి తెలియాలంటే పుస్తకాలు చదవాల్సిందే. ఈ-పుస్తకాలు చదివితే ఆ ఫీల్ ఉండదని పలువురు చెబుతున్న మాట. పెద్దలు అందరూ యువతను పుస్తకాల వైపు ప్రోత్సహించాలి' అని గవర్నర్ సూచించారు.

# 200 ఎకరాల ప్రభుత్వభూమిని రక్షించాం

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. జీహెచ్ ఎంసీ చట్టం కింద ప్రభుత్వం ప్రత్యేక అధికారులు ఇచ్చింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యక్రాంతం కాకుండా హైడ్రా రక్షించింది. ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ పై ప్రజల్లో అవగాహన పెరిగింది. 1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్ టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్ టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్ టీఎల్ ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్ తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్ తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్ టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం.

ఎఫ్ టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్ టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. 27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్ ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్ పై కుడా దృష్టి పెట్టాం. 2025 లో జియో ఫెన్సింగ్ సర్వే. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్ లో ఉన్న డీఆర్ ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం.

త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రా లో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం. హైడ్రా కు త్వరలో ఒక ఎఫ్ ఎం ఛానల్ కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది.

జులై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతిసోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్ టీఎల్ లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజల ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం.

## తెలంగాణ నేతల సిఫార్సులకు నో

(మొదటి పేజీ తరువాయి)

సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు వస్తున్న వార్తలు నిజం కాదని తెలిపారు. మీడియాలో అలా ప్రచారం జరుగుతోందని.. కానీ తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఈవో శ్యామల రావు వివరణ ఇచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించకపోవడంపై రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ టీటీడీ తీరును బహిరంగంగానే తప్పుబట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని.. వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలపై దర్శనానికి అవకాశం కల్పించినట్లు మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వెలువడ్డాయి. దీంతో అప్రమత్తమైన టీటీడీ ఈవో శ్యామల రావు.. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ లీడర్ల లేఖలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు.

# తెలుగు భాషను కాపాడుకుందాం..

(మొదటి పేజీ తరువాయి)

వారందరికీ వందనాలు' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.'తెలుగు భాషా, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే మనం గొప్పవారమవుతాం. జాతి మనుగడకు, వికాసానికి ధైర్యం కావాలి. భాష లేకపోతే.. ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం అవుతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదని.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు నిత్యం వెలుగొందాలని కోరుకునే వ్యక్తిని నేను. తెలుగు భాషను దేశంలో వంద మిలియన్లకుపైగామాట్లాడతారు. తెలుగుభాష పలుకుబడి వినసొంపైనది. అది సంగీతంలా ఉంటుంది.

సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు. ఇంత అద్భుతమైన మన తల్లి భాష తెలుగును.. వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం వేరే భాష, సంస్కృతి వచ్చి కొల్లగొట్టడాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా.. శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు.. భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్ర హ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. ఈ వారసత్వం మరవకండి. మీరు గుర్తుంచుకోండి.. మీ పిల్లలకు గుర్తు చేయండి. 'భాష అనేది భావ వ్యక్తీకరణకు ఒక సాధనం. ప్రస్తుత కర్తవ్యం అభివృద్ధితోపాటు.. భాషా సంస్కృతులను మనం రక్షించుకోవాలన్నారు. 'ఎన్టీఆర్ వల్ల తెలుగు భాషకు.. ప్రజలకు గౌరవం పెరిగింది. ప్రభుత్వ అవార్డులకన్నా.. సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న. తెలుగును పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలి. పత్రికలు, ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే.. మాతృభాష అభివృద్ధి, వైభవం దక్కుతుంది' అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. 'తెలుగు తల్లి ముద్దుబిడ్డ, మహోన్నత వ్యక్తి, తుది శ్వాస వరకూ తెలుగు భాష, సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడిన యోధుడు రామోజీరావు సభా వేదిక నుంచి మిమ్మల్నందర్నీ చూస్తుంటే.. యావత్ తెలుగు ప్రపంచం నా ముందు సాక్షాత్కరిస్తోందని అన్నారు. తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసెలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు సాహిత్యం, వైభవం గురించి అనర్గళంగా ఇక్కడ మాట్లాడారన్నారు. తెలుగు జాతి అంటే మదరాసీలు కాదని తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచారన్నారు. పురాణాలు, ఇతిహాసాలు దాటి ప్రజల భాషగా తెలుగు భాష మారిందన్నారు. ఒక సంగీతం తరహాలో అందమైన భాష తెలుగు భాష అని కొనియాడారు. వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారని విమర్శించారు.

తగినంత గుర్తింపు కూడా భాషకు దక్కలేదన్నారు. వాడుక భాషలో మనం ఇంకా ప్రజలకు దగ్గర కాలేదని.. తెలుగు భాష వృద్ధిపై మన ప్రభుత్వాలు దృష్టి పెట్టింది లేదన్నారు. కొన్ని దేశాల్లో వారి మాతృభాషలో విద్యాబోధన చేసి అద్భుతాలు సాధించారని వెల్లడించారు. వారి సాంకేతికతను, విజయాలను వారి భాషలోనే రాసుకున్నాయన్నారు. భవిష్యత్తుతరాలకు మాతృభాషపై ఒక గౌరవం కలిగించాయన్నారు. ఆ తరహాలో మన తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. 'పర భాషను నేర్చుకోండి... వ్యామోహం పెంచుకోకండి. నా సంస్కృతి నాశనం కాకుండా చూడాలని గాంధీజీ చెప్పేవారు.


మాతృభాషలో విద్యను అభ్యసించి చాలా మంది ఉన్నత స్థితికి చేరారు. పెట్టుబడిదారులు ఇంగ్లీషు భాష ఉంటేనే ఉద్యోగాలు అనే పరిస్థితి కల్పించారు. తెలుగు భాషలోచదివి... దేశ విదేశాల్లో రాణిస్తున్న వారు ఎందరో. ప్రజా బాహిళ్యంలో మాతృభాషలోనే అన్ని నిర్ణయాలు ఉండాలి. ప్రభుత్వాలు కూడా తెలుగు భాషలోనే ఆదేశాల కాపీలు ఇచ్చే ఆలోచన చేయాలి. తెలుగు భాష వైభవం వల్లే తెలుగు రాష్ట్రాలకు కీర్తి ఉంటుంది. మన ఆచార, వ్యవహారాలు సక్రమంగా అమలు చేయాలి. అభివృద్ధితో పాటు భాషా సంస్కృతిని అలవాటు చేసుకోవాలి' అని జస్టిస్ ఎన్వీ రమణ వెల్లడించారు. మాతృభాషపై మమకారం ఉన్న వారి వల్లే మన భాషకు గౌరవం దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ వంటి వారి వల్ల మన భాషకు, మన తెలుగు వాళ్లకు గౌరవం పెరిగిందన్నారు. మానవ బంధాలతో కూడిన రచనలే కలకాలం ప్రజల్లో నిలుస్తాయని.. కన్యాశుల్కం వంటి రచనలే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే అవార్డులు కన్నా... సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న అని తెలిపారు.

తెలుగు భాషను పరిపుష్టం చేయాలనే ఆలోచనపై ప్రభుత్వం సానుకులంగా స్పందించాలని కోరారు. పత్రికలు, టీవీ ఛానళ్లు కూడా తెలుగు భాష అభివృద్ధి కోసం పాటుపడాలని.. లేదంటే భవిష్యత్తులో తెలుగు పేపర్లు, ఛానళ్లు చూసే పరిస్థితి ఉండదన్నారు. 'తమిళనాడులో అక్కడ భాషాభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని.. ఆ తరహాలో మన దగ్గర పాలకులు స్పందించడం లేదు. అక్కడ ఉన్న ఐక్యత, మన దగ్గర లేదనేది వాస్తవం. కవులు, భాషాభిమానులను చూసి ప్రభుత్వాలు భయపడవు. ప్రజలను కూడా తెలుగు భాషోద్యమంలో భాగస్వామ్యం చేయాలి. ప్రజల మద్దతుతో మన ప్రభుత్వం ఏర్పడుతుంది. తెలుగు భాషకు మద్దతు ఇచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించండి. అప్పుడే మన భాష అభివృద్ధి, వైభవం తప్పకుండా సాకారం అవుతుందని ఎన్వీ రమణ పేర్కొన్నారు.

కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం భాష అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వం తెలుగు భాషను అణచివేసేలా ఇచ్చిన జివో 85ను రద్దు చేయాలన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న ఈ కేసుపై దృష్టి పెట్టాలన్నారు. తెలుగు భాష ప్రాధికారిక సంస్థను మళ్లీ పునరుద్ధరించాలన్నారు. 2019 కి ముందు చంద్రబాబు ఏర్పాటు చేసినా.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ మహా సభల ద్వారా కవులు, రచయితలకు ప్రోత్సాహం అందించాలని.. వారికి భాషాభివృద్ధి కోసం పని చేసేలా ప్రోత్సహించాలన్నారు. 'తెలుగువారి శక్తి... తెలుగువాడి నాడి వ్యాపించాలి.. నేను కోరుకునేది అదేనంటూ ముగించారు.

# మొయినాబాద్ మున్సిపాలిటికి చిలుకూరు బాలాజీ పేరు పెట్టాలి

- **మున్సిపాలిటిలో విలీనం అవుతున్న గ్రామాల ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి**
- **జిల్లా కలెక్టర్‌కు ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి రాసిన లేఖను అందిస్తున్న చిలుకూరు గ్రామస్తులు**



మొయినాబాద్, (వార్త వేదిక సూర్య): ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న మొయినాబాద్ మున్సిపాలిటికి తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన చిలుకూరు బాలాజీ పేరు పెట్టాలి. మున్సిపాలిటిలో విలీనం చేస్తున్న గ్రామ పంచాయతీల్లో చిలుకూరు గ్రామ పంచాయతీ జనాభ పరంగా, ఓటర్ల సంఖ్య పరంగా చాలా పెద్దది. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని మున్సిపాలిటికి చిలుకూరు బాలాజీ పేరు పెట్టాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి లేక రాసారు.

ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి రాసిన లేఖను శనివారం చిలుకూరు గ్రామానికి చెందిన మాజీ జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు, నాయకులు జిల్లా కలెక్టర్‌కు లేఖను వినతిపత్రాన్ని అందించారు. మొయినాబాద్ మున్సిపాలిటి అవుతుందనే ప్రతిపాదనలు ఉన్నట్లుగా నా దృష్టికి వచ్చింది. కానిమున్సిపాలిటిలో విలీనం అవుతున్న గ్రామాల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీ పరిపాలన విధానం మాత్రమే ఉండాలని మెజారిటీ ప్రజలు స్పష్టమైన అభిమతాన్ని వ్యర్థం చేస్తున్నారు. ప్రతిపాదిత మున్సిపాలిటికి ప్రజలు అనుకూలంగా లేదు మున్సిపాలిటిలో విలీనం చేయనున్న గ్రామ పంచాయతీ ప్రజల అభిప్రాయాలను సేకరించి వారి అభిమతం మేరకు మున్సిపాలిటి చేస్తే కొత్త మున్సిపాలిటి అభివృద్ధిరియ ప్రజలు కూడ స్వాగతిస్తారని, అభివృద్ధిలో భాగస్వాములు అవతారని ఆ లేఖలో తెలిపారు మెజానిటి ప్రజలు మున్సిపాలిటి రావాలని కోరుకుంటే మున్సిపాలిటి చేయాలని నిర్ణయం తీసుకున్నప్పుడు నిలుకూరు బాలాజీ పేరు మీదుగా మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్థానికంగా చిలుకూరు బాలాజీ సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా కేంద్రంగా ఉందని, స్థానిక ప్రజల్లో మంచి గుర్తింపులో చిలుకూరు బాలాజీ అంతర్భాగం అయ్యిందని చెప్పారు.


ఈ ప్రాంత ప్రజల మనో భావాలను పరిగణలోనికి తీసుకొని సమాజం విలువలు మరియు ఆకాంక్షలను ప్రతిబింభించే విధంగా మున్సిపాలిటీకి చిలుకూరు. బాలాజీ పేరు పెట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఇట్టి విషయాన్ని తీవ్రంగా పరిగణలోనికి తీసుకుంటారని, సున్నితత్వంతో పరిశీలిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

అదే విదంగా ఎంపీ ఇచ్చిన లేఖతో పాటు చిలుకూరు గ్రామస్తులు కూడా మున్సిపాలిటికి చిలుకూరు బాలాజీ పేరు పెట్టాలని వేరుగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, నాయకులు శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ సహదేవ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు

# పురస్కారాలు సమాజానికి సేవ చేసేవారికి గుర్తింపునిస్తాయి

## వకుళాభరణం కృష్ణమోహన్ రావు బీసీ కమిషన్ మాజీ చైర్మన్






హైదారాబాద్, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య): కళా నిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ, వి3న్యూస్, విశ్వంభర తెలుగు దినపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ నందు నిర్వహించిన కార్యక్రమ వేదికపై వివిధ రంగాలలో ముగ్గురికి స్వర్ణ నంది పురస్కారం లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ రావ్ మాట్లాడుతూ పురస్కారాలు, సత్కారాలు, అవార్డులు సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ సమాజానికి సేవలు చేసే వారికి గుర్తింపు ను ఇస్తాయి అన్నారు. సభాధ్యక్షులు కాచం సత్యానారాయణ గుప్త సిఇఓ విశ్వంభర, వి3న్యూస్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే వారికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుంది అన్నారు. గౌరవ అతిథి సుంకర సత్యారాయణ పూర్వ డీసీపీ కరకమలములచే శ్రీమాన్ శ్రీ తిరువాయిపేట పురుషోత్తమ్ అయ్యాళ్వార్ కు స్వర్ణనంది పురస్కారాన్ని , జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళా నిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎ సురేందర్ మాట్లాడుతూ అర్చక, పురోహితులు పురుషోత్తమ్ అయ్యాళ్వార్ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి సేవలకు గుర్తింపుగా స్వర్ణ నంది పురస్కారం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పురుషోత్తమ్ అయ్యాళ్వార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారం కు తమను ఎంపిక చేసిన కాళానిలయం సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఆధ్యాత్మిక సేవతోనే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుంది అన్నారు. ఈ పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ పుష్పలత సురేందర్ కళానియం వ్యవస్థాపకులు, స్వర్ణ నంది పురస్కార గ్రహీత లు కవయిత్రి దొంతు ప్రభావతి, సీనియర్ జర్నలిస్టు(ఎస్వీబీసీ), ప్రముఖ సామాజికవేత్త బండ సంగారెడ్డి, డాక్టర్ చింతపట్ల వెంకటచారి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ ప్రసిడెంట్, కేసీఆర్ చిత్ర యూనిట్ సభ్యులు, ప్రముఖ నాట్య గురువు జాహ్నవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# రాజేంద్రనగర్ మండలంలో... ప్రైవేట్ పాఠశాలల స్నేహభావకాలు అభినందనీయం

## గుర్తింపు పొందిన పాఠశాలల మండల స్థాయి క్రీడోత్సవాల్లో ఎంఈఓ కె. శంకర్ రాథోడ్

గండిపేట్ డిసెంబర్28 (వార్త వేదిక సూర్య): చిన్నారులను ఆట, పాటలతో కూడిన ప్రదర్శనల పట్ల ఆకర్శితులను చేస్తూ వారిలో చదువు పై ఆసక్తి కలిగించేలా ప్రోత్సహించాలని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె. శంకర్ రాథోడ్ సూచించారు. రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం తమ తమ పాఠశాలల మధ్య పోటీతత్వ పోకడలను పక్కన పెట్టి మండల స్థాయి క్రీడా పోటీలను ఉమ్మడిగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. శనివారం రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో అత్తాపూర్ రాంబాగ్ సమీపంలోని హైదరాబాద్ స్పాట్స్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన మండల స్థాయిల క్రీడోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ తాను మొదటి సారి ప్రైవేట్ పాఠశాలలు ఉమ్మడిగా కలసి మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం చూస్తున్నాన్నారు. ప్రైవేట్ పాఠశాల నిర్వహకులు తమ ప్రాంతాల్లోని ఇతర పాఠశాలతో పోటీ పడుతూ స్నేహభావాలు కలిగి ఉండడం చాలా తక్కువగా గమనిస్తుంటామన్నారు. కానీ రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అన్ని పాఠశాలలను ఏకతాటిపై క్రీడా పోటీలకు సన్నద్ధం చేయడం ఇతర ప్రాంతాల పాఠశాలలకు ఆదర్శంగా నిలువనుందన్నారు. ఇక యాంత్రీకంగా మారిన మనిషి జీవితంలో సెల్ ఫోన్, టీవీలు భాగంగా మారిపోయాయని, ఆ ఫలితం విద్యార్థుల పై చేడు ప్రభావాలను చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. చిన్నారులను తల్లిదండ్రులు ఎంత గరాభం చేసినా సెల్ ఫోన్ లు మాత్రం ఇవ్వవద్దని ఆయన సూచించారు. అలాగే ఇంట్లో పిల్లలు చదువుకునే సమయంలో టీవీలు పెట్టి మీరు చూస్తూంటే వారు కూడా ఆ టీవీలకు అలవాటు పడి చదువు పై శ్రద్ధను కోల్పోయే ప్రమాదాలు అధికంగా ఉంటాయన్నారు. నర్సరీ, ఎల్ కె జి, యూకెజి చిన్నారుకు పోటీలు నిర్వహించడం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో పోటాపోటీగా చిన్నారులు ప్రదర్శనలు ఇవ్వడం తల్లిదండ్రులతో పాటు నిర్వాహకులకు ఆనందం పంచుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎం. ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శి జి. శరవణ్ కుమార్, కోశాధికారి ఎస్ఆర్. రజినీ కాంత్, క్రీడా, సంస్కృతిక కార్యదర్శులు వేణు గోపాల్, బోయ లక్ష్మణ్, డాక్టర్ సంజీవ, యాదగిరి, రాంబాబు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



# శబరిమలై యాత్రకు బయలుదేరిన స్వాములకు వీడ్కోలు పలికిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

గండిపేట్, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి శబరిమలై యాత్రకు వెళ్తుతున్న స్వాములు సురక్షితంగా తిరిగి రావాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య ఆకాంక్షించారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్ సన్నిధానం నుంచి అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై యాత్రకు వెళ్లిన స్వాములకు కార్పొరేటర్ వీడ్కోలు పలికారు. 18 వ పడి గురు స్వాములు నరహరి, వేణుగోపాల్ గురుస్వామితో కలిసి స్వాములు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాములు యాత్రను ప్రశాంతంగా స్వామి వారిని దర్శించుకుని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ గురుస్వామి, మల్లేష్ గురుస్వామి, మహేష్ గురు స్వామి, సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బిజెఎంసీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై రీ వెరిఫికేషన్ చేపట్టిన కమిషనర్ శరత్చంద్ర

గండిపేట్, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య): ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ సర్వేను చేపట్టడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ హిమాయత్ సాగర్ లో కమిషనర్ సర్వే రీ వెరిఫికేషన్ చేపట్టారు. దరఖాస్తుదారుల ఇంటికి కమిషనర్ వెళ్లి స్వయంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్చంద్ర మాట్లాడుతూ.. స్థానికంగా సర్వేను పకడ్బందీగా చేపడుతున్నామని అన్నారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శ్రీశైలం, బిల్ కలెక్టర్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# సిసి రోడ్డు పనులను పర్యవేక్షణ

## - కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

ఎల్ బి నగర్,డిసెంబర్28 (వార్త వేదిక సూర్య): బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్ జి ఓ ఎస్ కాలనీలలో 78 లక్షల రూపాయలతో ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను శనివారం జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి విచ్చేసి పర్యవేక్షించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా రోడ్డు పనులను పూర్తి చేయాలని, నాణ్యత పరిమాణాలతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని, కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి మరియు ప్రతి కాలనీలో త్వరలోనే ఒకటొకటిగా అభివృద్ధి మరియు సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శరత్ కుమార్, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నికేతన్ రెడ్డి, వేణు, శ్రీకాంత్, ఉదయ్, వినయ్ కాలనీవాసులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జక్కిడికి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎల్ బి నగర్, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన జక్కిడి శివ చరణ్ రెడ్డికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె అజయ్ కుమార్, ఇటుకల



నాగేశ్,జానీ బాబా, యూసుఫ్ బాయ్, దన్ను, ప్రవీణ్,గిరిబాబు శుభాకాంక్షలు తెలిపారు.

# కుస్తీ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన సంకీర్తన్ యాదవ్




ఎల్ బి నగర్, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య): సౌత్ ఇండియా సీనియర్ కుస్తీ ఛాంపియన్ షిప్ పోటీలలో చైతన్యపురి డివిజన్ కు చెందిన తోట సంకీర్తన్ యాదవ్ సిల్వర్ మెడల్ సాధించాడు. గత రెండు రోజులుగా తమిళనాడులో రాడో ఆమెత్యూర్ రెస్ట్ లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సౌత్ ఇండియా కుస్తీ పోటీలలో 67 కిలోల విభాగంలో గెలుపొంది సంకీర్తన్ మెడల్ సాధించాడు. జై భవాని వ్యాయామశాల గోలకిడికి అర్జున్ పహిల్వాన్, అభిమన్యు యాదవ్ పహిల్వాన్ దగ్గర ఇతను శిక్షణ తీసుకున్నాడు. బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్ కుమారుడు కావడంతో చైతన్యపురిలో కుటుంబ సభ్యులు మిఠాయిలు పంచిపెట్టారు.

# బిజేఎంసీలో చెత్త సేకరణకు ప్రత్యేక చొరవ

## - కమిషనర్ శరత్చంద్ర

గండిపేట్,డిసెంబర్28 (వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛతకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నామని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 19 డివిజన్ భారతి నగర్ 21 డివిజన్ కాళిక నగర్, 21 డివిజన్ డాన్ బాస్కో నగర్ కాలనీలలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ శరత్చంద్ర ముఖ్య అతిథిగా హాజరై సేకరణను పరిశీలించారు.




అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో చెత్త సేకరణను పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. 100 శాతం చెత్తను సేకరించినందుకు అన్ని విధాల శ్రమిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సుభాష్, శ్రీధర్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# 31న నల్లగొండలో జరిగే సిపిఐ
# భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

### సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు లోడే సాయిలు

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):** నమ్మిన సిద్ధాంతం కోసం తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో గులాం రసూల్ వారసునిగా ఎన్నో పోరాటాలు నిర్వహిస్తూ భూమికోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం పోరాడుతున్న సీనియర్ కమ్యూనిస్టు ఉద్యమ నేత అంచలంచలుగా చిన్నప్పటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ నేడు భారత కమ్యూనిస్టు పార్టీకి 100 సంవత్సరాల వసంతోత్సవాలను జయప్రదం చేయవలసిందిగా కోరుతూ కామ్రేడ్ లోడ సాయిలు విలేకరులతో మాట్లాడుతూ చిన్ననాటి నుంచి అభ్యుద భావాలతో ఎదిగి నియోజకవర్గంలోని ప్రతి పల్లెల్లో సమస్యలు తెలుసుకుని గులాం రసూల్ ఇచ్చిన పిలుపుమేరకు తన అడుగుజాడల్లో నడుస్తూ సమస్యలు పరిష్కరించే దిశలో ప్రయత్నం సాగించాలి పార్టీ గుర్తించి భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా నియమించిన తరుణంలో జనగామ వాచ తండా గంగ మూల తండా కడప పల్లగట్టు తండా ప్రాంతాలలో గిరిజన సమస్యలు తెలుసుకుంటూ ప్రతి గ్రామాన పార్టీ శాఖలు నిర్మాణం చేస్తూ ప్రజా ఉద్యమాలపై చర్చిస్తూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తా అని తెలిపారు . గీతా పనివారల హక్కుల కోసం వారు సమస్యలు పరిష్కరించడంలో మండల స్థాయి నాయకునిగా ఎదిగి కామ్రేడ్ ధర్మ బిక్షం పార్లమెంటు సభ్యునిగా ఉన్నప్పుడు కల్లుగీత కార్మికులకు సొసైటీ భూమిని ఇవ్వాలని ఈ తాటి చెట్ల వనాలను పెంచుకోవాలని ప్రతి ఒక్క వృత్తిదారునికి



వృత్తిపరమైనటువంటి జీవనం సాగించాలని గ్రామానికి మూడు ఎకరాల భూమిని పంచాలని సుదీర్ఘమైన పోరాటం నిర్వహించడం జరిగింది రైతు కూలీల ఏకం చేస్తూ జనగాం దొర భూస్వాములకు వ్యతిరేకంగా దొరపాలను అంతమొందించే విధంగా ప్రత్యేకమైనటు వంటి కార్యాచరణ ఏర్పాటుచేసి హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాలను ఐక్యత పరుస్తూ దొర పరపీర పాలనను అంతమందించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ తరపున అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగింది జనగాం గ్రామంలో స్థానిక సంస్థ ఎలక్షన్లలో విద్యావంతుడు మేధావి యువకుడు గులాం రసూల్ గ్రామ ప్రజలు లోడ సాయిలు గారి నాయకత్వంలో ఏకగ్రీవంగా సర్పంచి గా ఎన్నుకున్న చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి జనగాం ప్రజలకు దక్కిందన్నారు జనగాం గ్రామ ప్రజలకు అడుగడుగున ఎదురయ్యే దొరల పాలనలో మొట్టమొదటిసారిగా ఎదురుదెబ్బగా నిలిచాం అదే ఉత్సాహంతో గ్రామంలో విద్యార్థులు యువకులు, మహిళలు ఎర్రజెండా నీడ కింద పనిచేస్తూ ఎంతో మంది జీవితాలను వెలుగులు ఇచ్చినామని అన్నారు.

రేకాడితే డొక్కానిందని నిరుపేదల పక్షాన నిలుస్తూ మండలం లోని పలు గ్రామాలలో ఎర్ర జెండా నాయకత్ తన ప్రజలను సమైక్యత పరుస్తూ జెడ్పిటిసి సభ్యులుగా భారత కమ్యూనిస్టు పార్టీ గులాం రసూల్‌ను గుర్తించి మొట్టమొదటిసారిగా మండలంలోని ఎర్రజెండా పక్షాన నిలబడిన వ్యక్తిని గెలిపించాలని పట్టుదలతో కృషిచేసి విజయం సాధించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ జనగాం శాఖ ముందంజలో ఉందని లోడే సాయిలు తెలిపారు పార్టీకి ప్రతిష్టంగా నిలిచేటి గ్రామీణ ప్రాంతా యువకులే ఆదర్శప్రాయంగా నిలుస్తారని తెలుసుకున్న తరుణంలో ఊరు ఊరున ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను యువకులను చేరదీసి శిక్షణ ఇస్తూ పార్టీకి రక్షణ కవచంగా నిలిచి ఉన్న తరుణంలో పార్టీ ప్రతిష్టమైందని తెలిపారు నేడు బూర్జవ పార్టీల వైపు యువకులకు మద్యం డబ్బు బిర్యాని ఎసనాలకు యువతను తప్పుదారి పట్టిస్తున్న పార్టీలకు సరైనటు వంటి గుణపాఠం చెప్పవలసిన అవసరం ఉందని తెలిపారు.

# 140 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ

### పానుగోతూ బాలు నాయక్

### చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, విజిలెన్స్ కమిటీ మెంబర్

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):** దేశవ్యాప్తంగా ప్రజల కోసం ఆలోచించి ప్రజల సమస్యలను ప్రయత్నిస్తూ నేటికీ 140 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విజిలెన్స్ కమిటీ మెంబర్ పానుగోతు బాలు నాయక్ తెలిపారు ఇందిరా గాంధీ కుటుంబం నుండి స్థాపించినటువంటి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆనాడు ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద ఇండ్లను నిర్మించి భూ పంపిణీ చేస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ నేటికీ మనదేశంలో అన్ని రాష్ట్రాలలో విస్తరింపజేసి పరిపాలన సజావుగా సాగే విధంగా రాజీవ్ గాంధీ సోనియాగాంధీ రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ చూసుకుంటుందని తెలిపారు ఎంతోమంది పార్టీ కోసం త్యాగాలు చేసినటువంటి వారిని స్మరిస్తూ వారి జ్ఞాపకాలను కాంగ్రెస్ పార్టీ మర్చిపోలేదని తెలిపారు.

ప్రత్యేక తెలంగాణ కోసం ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమాలు నిర్వహించిన ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన తెలంగాణ సమస్యను పట్టించుకోకపోవడం ద్వారా తెలంగాణ ప్రజలు ఉవ్వెత్తున సాగిన తరుణంలో సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజల కోసం వారి



జీవితాల భవిష్యత్తుల కోసం ఆలోచించి ప్రత్యేక రాష్ట్రమే తెలంగాణ ప్రజలకు మంచిదని గుర్తించి నేడు తెలంగాణ ఇచ్చిన మహా మేధావి సోనియాగాంధీ తెలంగాణ ప్రజలు ఎప్పటికీ సోనియాగాంధీ ఇచ్చినటువంటి తెలంగాణను తెలంగాణ ప్రజలు గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు నేడు తెలంగాణ ప్రభుత్వం మహిళలను గుర్తించి ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ 6 గ్యారంటీల పథకాన్ని అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది రైతు పక్షాన నిలబడి రైతుల కోసం అన్ని విధాలుగా సహకరిస్తూ రైతుకు వెన్న అంటూ ఉండి రైతు కష్టనష్టాలను తీర్చే భాగస్వామ్యంలో ముందు వరుసలో ఉందని తెలిపారు

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి
# 18 వేలు కనీస వేతనం ప్రభుత్వం నిర్ణయం చేయాలి

### కొల్లూరి అంజనేయులు

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** స్కీం వర్కర్లలో ఒకరైన ఆశ వర్కర్లు గత 19 సంవత్సరాల నుండి ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్లో అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని వారికి కనీస వేతనం 18000 ప్రభుత్వం నిర్ణయం చేసి వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు..... ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

శనివారం రోజున మోటకొండూరు మండల కేంద్రంలో సిఐటియు మండల ముఖ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగాఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా బస్సుజాత కార్యక్రమం నడుస్తుందని ఈ బస్సు జాత రేపుఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాకు చేరుకుంటుందని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఆశ వర్కర్లు వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు రాత్రి అనక పగలనక నిరంతరం ప్రజలకు ఆరోగ్యబారిన పడకుండా సేవలందిస్తున్నారని కానీ ప్రభుత్వం ఆశలకు చెల్లించేది పనిని బట్టి పారిదోషకం మాత్రమేనని ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు పనిలో ఉండాలని లేకపోతే పారితోషకాలు తగ్గించి రాస్తామని ఆశలను అధికారులు బెదిరిస్తున్నారని ఇప్పటివరకు



ఈఎస్ఐ పీఎఫ్ ఉద్యోగ భద్రత తదితర సమస్యలు కూడా పరిష్కారం కాలేదని ఆరోగ్య శాఖ మంత్రి గారికి రాష్ట్ర ఉన్నతాధికారులకు మరియు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రం ద్వారా ప్రభుత్వాన్ని కోరామని ఫిబ్రవరి నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యల పైన సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించిందని వాటి ఫలితంగా 2013 సంవత్సరంలో జరిగిన 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం స్కీం వర్కర్లలో భాగమైన ఆశలను కార్మికులుగా గుర్తించిందని స్కీములను ప్రైవేటీకరణ చేయరాదని తీర్మానం చేసిందని అన్నారు.


ఈ కార్యక్రమంలోసిఐటియు మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్ చీరాల ఉపేందర్ వంగపల్లి సాయిలు చెరుకు అనిల్ చారి నరసింహ బోట్ల తిరుమల బందెల భాస్కర్ కొల్లూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో కోరిన కోరికలు తీర్చే
# సుద్దాల శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులు

**దాతల అపురూప స్పందన నవగ్రహ విగ్రహా స్థాపనకు భక్తులు ఏల వరలక్ష్మి శ్రీనివాస్ 50 వేల రూపాయలు ప్రకటించారు.**

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):**
శనివారం సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహం స్థాపనకు కు ఆలయ పురోహితులు సరబోజు వెంకటేశ్వర చార్యులు ఆది చారి.

యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామాని లో స్వయంభుగా వెలసిన పురాతన కాలం నుండి భక్తుల కోరిన కోరికలు నెరవేరుస్తున్న శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి భక్తుల విశేష స్పందన మొదటి నుండి గ్రామస్తులు యువకులు భక్తులు అధిక సంఖ్యలో అధిక మొత్తంలో విరాళాలు సమర్పించి ఆలయ పుర నిర్మాణానికి సహకరించారు. అదేవిధంగా నేడు ఆలయ ప్రాంగణంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపనకు భక్తులు వరలక్ష్మి శ్రీనివాస్ తమ వంతు సహాయంగా 50 వేల రూపాయలను అందించారు అదేవిధంగా ఆలయ నిర్మాణంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ నిర్మాణానికి ఆలయ ప్రధాన అర్చకులు సరబోజి వెంకటేశ్వర చార్యులు వారి కుమారుడు ఆది చారి తమ వంతు సహాయంగా పూర్తి ఖర్చు విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.




సుద్దాల శ్రీ శ్రీ శ్రీ భక్తాంజనేయ స్వామి మహిమానిత శక్తులతో భక్తుల కోరిన కోరికలను తీరుస్తూ దినదిన ప్రమాదమానంగా గుడి అభివృద్ధి జరుగుతుంది కేవలం సుద్దాల గ్రామ భక్తులే కాకుండా దేవాలయానికి చుట్టూ నాలుగు మండలాల గుండాల ఆత్మకూర్ మోత్కూర్ మోటకొండూర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

అదేవిధంగా ప్రతి మొదటి శనివారం మూడవ శనివారం శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి వారి భజన బృందం భక్తులచే హనుమాన్ చాలీసా సామూహిక పారాయణ కార్యక్రమాలు భజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయి ముఖ్యంగా ప్రతి శనివారం స్వామివారి దర్శనం చేసుకుని 11 ప్రదర్శనలు చేసి అర్చన కార్యక్రమాలు నిర్వహించి కోరుకున్న భక్తులకు నెలల వివిధలోనే కోరుకున్న కోరికలు నెరవేయడం జరిగిందని పలువురు భక్తులు తెలియపరిచారు.

ఈ సందర్భంగా హనుమాన్ భక్తుడు కొత్తపల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ సుద్దాల శ్రీ శ్రీ శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయం గ్రామానికి సమీపంలో పచ్చని వాతావరణంలో ఆలాదకరంగా భక్తులకు సౌకర్యార్థంగా ఉంటూ ఆలయ ప్రాంగణంలో సీతారామచంద్ర విగ్రహాలు హనుమాన్ విగ్రహాలు నాగపడికలు మరియు అత్యంత విశిష్టమైన వేప రావి చెట్టు ఉండడం మంచినీటి సదుపాయం విద్యుత్ సిసి రోడ్డు సదుపాయం ఉండడం ఆలయం యొక్క విశిష్టతని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు ఏల లింగం కొత్తపెల్లి కృష్ణమూర్తి, బత్తిని మహేష్ యమ గాని వెంకటేష్ బత్తిని రాజు వెంకటేష్ కోల ప్రవీణ్ సత్యనారాయణ కొండల్ రెడ్డి రాజాలు సురేష్ కాసం నాగేష్ శోభారాణి రామా తదితరులు పాల్గొన్నారు.






## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం ప్రకటించిన నూనె గూడెం వాసులు

**గుండాల, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):** శనివారం గుండాల మండలం నూనె గూడెం గ్రామంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి కి సంతాపం ప్రకటించి వారు చేసిన సేవలు స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మధ్య పురం పరశురాములు పార్టీ ఉపాధ్యక్షులు అందం సంజీవరెడ్డి కార్యకర్తలు మెరుగు నర్సిరెడ్డి మెరుగు కృష్ణారెడ్డి కప్పరి నర్సిరెడ్డి గన్న అనిల్ కుమార్. బత్తిని చిటికల్ బొంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్లకై దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని దివ్యాంగులైన విద్యార్థినీ విద్యార్థులకు వారు చదువుతున్న కళాశాలలకు తెలియజేయునదేమనగా, తెలంగాణా ప్రభుత్వము 2024-25 సంవత్సరమునకు గాను ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కై 1 నుండి 10వ తరగతి చదువుచున్న దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులు మరియు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కై ఇంటర్ మరియు ఆపైన చదువుచున్న ఓసి దివ్యాంగ విద్యార్థులు రెన్యువల్ కొరకు, కొత్తగా స్కాలర్షిప్స్ కై ఈ క్రింద చూపబడిన వెబ్ సైట్ నందు తేదీ: 31.01.2025 వరకు నమోదు చేసుకొని అట్టి దరఖాస్తును కలెక్టరేట్ సముదాయము నందలి G-1 నందుగల జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ కార్యాలయము, యాదాద్రి భువనగిరి జిల్లా నందు సమర్పించవలసినదిగా జిల్లా సంక్షేమ అధికారి, శ్రీ కె. నర్సింహా రావు గారు తెలియజేసినారు. https://tgepass.cgg.gov.in నందు నమోదు చేసుకొనగలరు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల మహా పడిపూజ

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):**
మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పరిహార క్షేత్రం అయ్యప్ప స్వామి సన్నిధానంలో శనివారం స్థానిక మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య యాదవ్ కుమారులు కిరణ్ స్వామి, అరుణ్ స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు.



ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి గురు స్వాములు సోమనబోయిన ఐలయ్య యాదవ్, చిలువేరు జంగయ్య, బాలగోని బాలరాజు, దూసరి వెంకటేశం గౌడ్, చిలువేరు యాదయ్య, చిలువేరు సాయి బాబా, బొమ్మగాని రఘు, ఏపూరి మహేష్, జనగాం శ్రీను, సాయి, గవ్వల జంగయ్య, శివ, ప్రవీణ్, ప్రసాద్, వడ్డేపల్లివంశీ, వడ్డేపల్లి పవన్ జనగాం సంజీవ. బాలకృష్ణ, మారుతి, కార్తిక్ మరియు భక్తులు తలారి వంశీ పందుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా

### - ఒకరు మృతి - పలువురికి గాయాలు

**గుండాల, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):** గుండాల మండలం రామరం గ్రామానికి చెందిన మెంట యాదయ్య 70 సంవత్సరాలు (వయసు) రామారం గుండాల గ్రామాల సమీపంలో వస్తా కొండూరు గ్రామానికి సంబంధించిన శనివారం సాయంత్రం ఆటో బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి ఒకరు మృతి చెందారు సుద్దాల గ్రామంలో సెంట్రింగ్ పని చేసి వస్తున్న కూలీలు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడింది దీంతో అందులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు కాగా... ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో 108 ద్వారా జనగాం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు మృతుని కుమారుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై డి సైదులు తెలిపారు.












## ఆరోగ్యంపై అవగాహన సదస్సు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 28 (వార్త వేదిక సూర్య):** మండలంలోని జూలూరు కప్రాయిపల్లి గ్రామాలలో బీబీనగర్ కిడ్స్ కింగ్ డమ్ గ్రామర్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై సమ్మేళన కార్యక్రమం శనివారం నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామాల్లో విద్యార్థులు భారీగా ర్యాలీ నిర్వహించి ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొండవీటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తి గత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. మనం తీసుకునే ఆహారం, పాలు పెరుగుతో పాటు ప్రతి వస్తువు కల్తీ అవుతుందని ఆరోగ్య పరిరక్షణకై తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ కె. రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రఫిక్, ఉపాధ్యాయులు మోహన్ దాస్ , కావ్య రెడ్డి, సుజాత, మార్కెట్ డైరెక్టర్ లాలయ్య, నాయకులు గోడల ప్రభాకర్, కాసుల అంజయ్య, మక్తల గోవర్ధన్, ఉపాధ్యాయులు జల్ల వెంకటేశం, సునీల్ ,సుధాకర్, దుర్గ భవాని ,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్

**రామన్నపేట, డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన బండారి శ్రీరాములు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. శనివారం వారి కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ.5000/- అంద జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రము ఖులు,టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాబురావుకి నివాళులర్పించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**రామన్నపేట, డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ నీలం లలిత భర్త నీలం బాబురావు అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం వారి పార్థివ దేహానికి భువనగిరి



ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకాల కిష్టయ్య, డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి , పులగూర్ల లింగారెడ్డి ,చిల్లర స్వామి, మాజీ సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి, గాజుల అంజయ్య, పోలేపల్లి రమేష్, సలిగంజి వీరస్వామి, సలిగంజి కృష్ణకుమార్, సంగిశెట్టి మాణిక్యరావు, గ్రామ పెద్దలు బంధువులు పాల్గొని నివాళులర్పించారు.

## ప్రభుత్వ పథకాలు మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి

### నల్గొండ జిల్లా పిడి డిఆర్డిఓ వై శేఖర్ రెడ్డి

**నాంపల్లి, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):** నాంపల్లి మండల సమైక్య కార్యాలయంలో మండల మహిళా సమైక్య మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పిడి.డిఆర్డిఓ వై.శేఖర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలోవారు మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించినటువంటి వివిధ పథకాలు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ . స్త్రీనిధి .పెరటి కోళ్ల పెంపకం,పాడి, గేదెల లబ్ధిదారుల ఎంపిక మరియు ఎంటర్ప్రైజెస్ మీద రివ్యూ తీసుకోవడం జరిగింది. ఫిబ్రవరి వరకు 100% పూర్తి చేయవలసిందిగా పి డి,డి ఆర్ డి ఓ ఆదేశించడం జరిగింది ఈ సమావేశానికి గాలెంక ఇందిర స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు మండల సమైక్య అధ్యక్షురాలు, ఏపీఎం వినోద్ కుమార్, ఏపీఓ జి వెంకటేశం సీసీ సత్యనారాయణలు, నాగమణి, వివో ఏలు మరియు ఈసీ మెంబర్లు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ సమైక్య అధ్యక్షుడు హాజరు కావడం జరిగింది.



# వ్యవసాయ కార్మికుల పట్ల సోయి లేకుండా వ్యవరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### - ఇప్పటికైనా భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు డిమాండ్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 28 వార్తా వేదిక సూర్య**

తమ ఎన్నికల వాగ్దానంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన నేటికీ డబ్బులు ఇవ్వకుండా సోయి లేకుండా వ్యవహరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు విమర్శించారు. ఇప్పటికైనా భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి వెంటనే 12 వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబు కాడ ద్వారా వంద రోజులు పని చేసిన కుటుంబానికి 12 వేల రూపాయల స్కీముకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని వారు కోరారు. లబ్ధిదారులను గ్రామసభల ద్వారా అర్హత ఉన్న జాబు కార్డు దారులతోపాటు వలస కార్మికులకు, కూలి పని చేసుకుని బతికే పేదలందరిని అర్హులుగా ఎంపిక చేయాలని వారు సూచించారు. జాబు కార్డు ఆధారంగా లబ్ధిదారులను గుర్తిస్తామంటే చాలా మందికి వివిధ కారణాల చేత జాబు కార్డు లేని పరిస్థితి ఉన్నదని దాని ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయడం అనేది కరెక్ట్ కాదని ఈ ఆలోచనను ప్రభుత్వం తక్షణమే స్పష్టి చెప్పి గ్రామాలలో సభలు నిర్వహించి భూమిలేని ప్రతి కూలీని, పేదలను ఈ స్కీంకు ఎంపిక చేయాలని అన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం కోసం పనిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘాలు, దళిత, గిరిజన, మహిళ, ఎన్జీవోలు వంటి సంఘాలతో ఉమ్మడి సమావేశము ప్రభుత్వం నిర్వహించి అభిప్రాయాలను తీసుకోవాలని వారు ప్రభుత్వానికి సూచించారు. దేశంలో వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి కనీస వేతనాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం కేరళ రాష్ట్రమని అన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కూడా అన్ని మున్సిపల్ పట్టణాల్లో అమలు చేస్తున్న రాష్ట్రం కూడా కేరళ రాష్ట్రమే అని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి తోపాటు అన్ని రంగాలను





ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజలకు సేవ చేస్తున్న వామపక్ష ప్రభుత్వాన్ని మతోన్మాద కార్పొరేట్ శక్తుల అనుకూలమైన మోడీ ప్రభుత్వం ఇబ్బందులు పెట్టాలని చూస్తుందని ఈ మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కేరళ వామపక్ష ప్రభుత్వానికి అండగా ప్రజా సంఘాలు, ప్రజాసామిక వాదులు, లౌకిక శక్తులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ మడుగు నర్సింహ్మా మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 12 వేల రూపాయల స్కీమ్ అమలు కోసం, మోడీ ప్రభుత్వం దళితులపై జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా, దళితవాడల అభివృద్ధి కోసం, చట్టాల అమలు కోసం, కూలీ రేట్ల పెంపు కోసం, భూమి పంపిణీ కోసం జనవరి 1 నుండి 30వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని కూలీ వాడలలో, దళిత గిరిజన పేటలలో పర్యటనలు చేస్తామని దాని ఆధారంగా గుర్తించిన సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామని ఈ పోరాటాలను ప్రజలు, వ్యవసాయ కార్మికులు బలపరిచి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చినారు. జిల్లాలో ఆరేడు మండలాల్లో కొనసాగుతున్న భూపంపి నిషేధం ఎత్తి వేత కోసం కూడా పోరాటాన్ని కొనసాగిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికలలో మున్సిపల్ పట్టణాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభం ఇస్తామని చెప్పిన దాని ప్రకారం అమలు చేయాలని నర్సింహ కోరినారు. ఇంకా ఈ వర్క్ షాప్ లో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల్ల పెంటయ్య, సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాస్ చారి, సల్లూరి కుమార్ ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, పల్లెర్ల అంజయ్య జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, దొడ్డి బిక్షపతి, వల్లంబట్ల శ్రీనివాసరావు, మాన సాలయ్య, రాపోతు పద్మ, కేతావత్ లక్ష్మి, చింతకాయల నరసింహ, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కొండాపురం యాదగిరి, బొల్లెపల్లి కిషన్, కటికల రామచంద్రం, నాయకులు పొట్ట వెంకటయ్య, చారకొండ వెంకటేశ్వర్లు, పావనగంటి నగేష్, చెక్కిళ్ల ఉపేంద్ర, గాదె చంద్రయ్య, గడ్డం సుదర్శన్, వేముల లక్ష్మయ్య పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### లాయర్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది నర్రి స్వామి

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 28 వార్తా వేదిక సూర్య**

శనివారం మల్లారెడ్డి గూడ గ్రామంలో తెలంగాణ రైతాంగ పోరాట వీరుడు దొడ్డి కొము రయ్య విగ్రహాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని రేపు నిర్వహిస్తున్నారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ,లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెండ్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ నీ ఆహ్వానిస్తూ మల్లారెడ్డిగూడెం కురుమ సంఘం నాయకులు ప్రజలు ఆహ్వాన పత్రాన్ని అందజేయడం జరిగింది



ఈ సందర్భంగా హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ సామాజిక చైతన్యం కోసం ఆరోజు రైతాంగ పోరాటంలో ప్రాణాలు అర్పించిన దొడ్డి కొమురయ్య విగ్రహానికి నా వంతు సహాయంగా ఆర్థిక సాయం అందించడం అదేవిధంగా ఆరోజు కార్యక్రమానికి వచ్చే ప్రజలకు అన్నదానం చేసే కార్యక్రమానికి నా వంతు సహకారం అందించడం చాలా సంతోషకరం మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో రాజ్యాధికారం దిశగా ప్రయాణం చేయాలని కోరుకుంటున్నాను అన్నారు రేపు జరిగే కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర స్థాయి కార్యకర్తలు గ్రామ మండల నాయకులందరూ పాల్గొనాలని అదేవిధంగా వివిధ గ్రామాల ప్రజలందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరు కుంటున్నాం అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ముషాం చంద్రశేఖర్, నక్కరాజు, శ్రీరామ్ అనినుమల్ల,మజ్జిగ కృష్ణ, రామ్ ప్రతిజ్ఞ చారి, దువ్వ నవీన్, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.





# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### - కలెక్టర్ ఎం హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):** వివిధ సమస్యలతో వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రోజు భువనగిరి పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది సిబ్బంది ఆబ్సెంట్ అయ్యారని ఆరా తీశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఓ. పి రిజిస్టర్ ను పరిశీలించి , ఈరోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు.మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచా లన్నారు. ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటిం చాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో



వార్డును పరిశీలించి చికిత్స పొందుతున్న పేషంట్లతో కలెక్టర్ మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్యం గురించి పేషెంట్ లను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వైద్యం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మంచి ఆహారం అందిస్తున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా మెరుగైన వైద్యం అందుతుందని, పేషెంట్లు ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్లి డబ్బులను వృధా చేసుకోవద్దని, ప్రజల వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, రాజారామ్, చిన్నా నాయక్, వైద్య అధికారులు అనిల్ కుమార్, కిరణ్, కరణ్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘన నివాళులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరిలో జిల్లా మహిళా కాంగ్రెస్ స్టేట్ ఇన్చార్జి కోఆర్డినేటర్, మాజీ జెడ్పిటిసి నీలం పద్మ ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తాలో దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నిజాయితీకి నిరాడంబరతకు మారుపేరైన డాక్టర్ మన్మోహన్ సింగ్ కు తెలంగాణ రాష్ట్ర కి అవినాభావ సంబంధం ఉంది. ఆరు దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కల నెరవేర్చిన దేవుడు హనీ పద్మ అన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు ఎన్నో అడ్డంకులు ఎదురైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఎన్ని కష్టాలైనా ఓర్పుతో సహించి మనకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప మహనీయుడు మన్మోహన్ సింగ్ ఆయనకు తెలంగాణ ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారని అన్నారు.

ఆర్థిక సంస్కరణలే సమాధానాలు దేశ ఆర్థిక బలోపేతానికి పునాదులుగా నిలిచినాయి మృదువుగా కనిపించే మన్మోహన్



సింగ్ కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో సిద్ధహస్తులు ఆయన నేతృత్వంలో పదేళ్ల యూపీఏ ప్రభుత్వం హయాంలో ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ చట్టం, ఆధార్ కార్డు, గ్రామీణ ప్రజల కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, జాతీయ ఆహార భద్రత చట్టం, విద్యా హక్కు చట్టం, రైతు రుణమాఫీ పథకం వంటి పలు విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. అలాంటి మహనీయన్ని కోల్పోవడం చాలా బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మహిళా కాంగ్రెస్ తరఫున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మంజుల స్వరూప, రజిత, లక్ష్మి, నీరజ, స్వాతి, పద్మ, లక్ష్మి, తార తదితరులు పాల్గొన్నారు.



# తూకంలో మోసం...

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 28(వార్తా వేదిక సూర్య):** తూనికల కొలతల్లో మోసం నిత్యకృత్యం అయ్యాయి.కూరగాయలు,చికెన్, కిరణం, బేకరి స్వీట్స్, పెట్రోల్.. పట్టణం, పల్లె,చిన్న, పెద్ద తేడా లేకుండా వినియోగదారులు అంతటా నష్ట పోతున్నారు. ఈ మోసాలను అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు, తూకం లో జరుగుతున్న మోసం పై మార్కెట్ లో పరిశీలించగా పలు మోసాలు వెలుగు లోకి వచ్చాయి. తరాజు బాట్ల ద్వారా కొనుగోలు చేసిన వస్తువుల్లో తేడాలు స్పష్టంగా కనిపించాయని వినియోగదారులు వాపోతున్నారు. చికన్ షాపుల్లో కొనుగోలు చేసిన చికెన్ లో తేడా కనిపించిందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు.తూనికలు కొలతల శాఖ నిబంధనల ప్రకారం ప్రతి వ్యాపారి రెండు సంవత్సరాలకు ఒకసారి సీల్ వేయించాలి. తేడా వస్తే రిపేర్ వద్దకు వెళ్లి సరిచేయించు కోవాలి. చాలా మంది వ్యాపారులు ఇలా చేయించడం లేదు. బహిరంగ మార్కెట్లో డ్రై ఫ్రూట్స్, బేకరి షాపు లో బిస్కెట్స్ లాంటివాటి ని కవర్ల లో ప్యాక్ చేసి కవర్లపై ఎక్స్ పైరి తేది, ఎమ్మార్పీ, బరువు ముద్రించడం లేదు. చేపలు, మటన్, చికెన్ షాపుల్లో మోసాలు అధికంగా జరుగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

తూకం వేసే వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాంటల్లో సైతం అక్రమాలకు పాల్పడుతున్నారని, కూరగాయల వ్యాపారులు బాట్లకు బదులు రాళ్ళ ను ఉపయోగించి తూకం వేస్తున్నారు దీనివల్ల నష్టపోతున్నామని, అధికారులు పట్టించుకోవడం లేదని వినియోగదారులు వాపోతున్నారు.

హైద్రాబాద్ తమ నివాసంలో జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు శ్రీ గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి గారికినీ శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి ముందుగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్య రమేష్ నాయక్

– దేవరకొండ (వార్త వేదిక సూర్య):



# పెండింగ్ వేతనాలు ఇవ్వాలి
# ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలి

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 28(వార్తా వేదిక సూర్య):** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించి, ప్రభుత్వం కార్మికులకు ఎన్నికలలోఇచ్చిన హామీని అమలుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికుల రెండో రోజు టోకెన్ సమ్మెలో భాగంగా నల్లగొండ ఎమ్మార్వో కార్యాలయం ముందు కార్మికులతో రెండో రోజు డిమాండ్స్ తో కూడిన ఫ్లకార్డ్స్ ప్రదర్శించి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల వేతనాలు నెలల తరబడి పెండింగ్లో ఉండడం వలన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన గ్రీన్ ఛానల్ ద్వారా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం అమలు చేయాలని, అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపాలిటీ తరహా వేతనాలు చెల్లించాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం వలన కార్మికులకు అవగాహన లేని పనులు చేయడం వలన అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు చనిపోయారని వారి కుటుంబాలు వీధిన పడిన పరిస్థితి దాపురించిందని, చనిపోయిన కార్మికులకు ఎలాంటి ప్రమాద బీమా సౌకర్యం లేనందున వెంటనే ప్రభుత్వము కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులను రెండవ పిఆర్సిలో చేర్చాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా 5 లక్షల రూపాయలు చెల్లిం చాలని గ్రామపంచాయతీ ద్వారా రావలసిన సబ్బులు, బట్టలు, చెప్పులు, నూనెలు, కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలను ఈ అసెంబ్లీ సమావేశాలలో చర్చించి పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పెద్ద ఎత్తున నిరవధిక సమ్మె చేయడానికి కూడా వెనకాడబోరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సోషల్ మీడియా జిల్లా బాధ్యులు ఇరిగి ఎల్లేష్, యూనియన్ మండల నాయకులు పొట్టపంగి సైదులు, బక్కతోళ్ళ రేణుక, బోగరి సైదులు, చింతకింది భద్రయ్య, కుడతాల లింగమ్మ, పోలే సుధాకర్, నాగమణి, శంకరయ్య, యాదగిరి, నరసింహ, మల్లయ్య, భీమయ్య, ప్రణయ్, కళ్యాణి, భాగ్యమ్మ, సైదమ్మ, శంకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# 15,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ సొసైటీ

**దేవరకొండ డిసెంబర్ 28 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన జోరీగల ఆంజనేయులు భార్య పుష్పలత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృతి చెందింది .వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వీరిది పేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సభ్యులు శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యుల సహకారంతో 15000 రూపాయలను ఆంజనేయులు కుటుంబానికి అంద జేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సభ్యులు సొసైటీ సభ్యులకు కృతజ్ఞ తలు తెలియజేశారు. సొసైటీ నిర్వాహకులు మాట్లాడుతూ నిజమైన పేదవారికి మేమున్నామంటూ సొసైటీ సభ్యుల సహకారంతో తమ వంతుగా సహాయ సహకారాలు చేసేందుకు ఎల్లవేళలా ముందు ఉంటామన్నారు. మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు శాయ శక్తులకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్ర మంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సభ్యులు. కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, దండు రవి కుమార్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, అలుగుల సాల్ రెడ్డి, కొండమీది అంజయ్య, బొడ్డుపల్లి యాదగిరి.భువనగిరి వెంకటేశ్వర్లు, గ్యార యాదగిరి. ఆదిరాల రమేష్, వస్కుల ప్రవీణ్, అందుగుల పరమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి సాగర్
## సాగర్ డ్యామ్‌పై సీఆర్పీఎఫ్ భద్రత తొలగింపు

**నాగార్జునసాగర్,డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** నాగార్జున సాగర్ ప్రధాన డ్యాంపై సీఆర్పీఎఫ్ భద్రత తొలగించారు. నాగార్జున సాగర్ డ్యాం తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి వచ్చింది. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం రాజుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం నాగార్జున సాగర్ డ్యాం భద్రత కేఆర్ ఎంబీ అధీనంలో ఉండటంతో



సీఆర్ పీఎఫ్ బలగాలతో భద్రత నిఘాలో ఉంది.. ఇరు రాష్ట్రాల మధ్య అవ గాహన రావడంతో సీఆర్పీఎఫ్ నుంచి భద్రతపరమైన చర్యలను ఎస్పీఎఫ్ అప్పజెప్పారు. బోర్డుకు ఇండెంట్ ఇస్తున్నా తెలంగాణను పదేపదే అడగాల్సి వస్తోందని.. 13వ గేటు నుంచి తమ వైపు ఉన్న గేట్లను తామే ఆపరేట్ చేసుకుంటామని కృష్ణా బోర్డుకు లేఖ రాసింది. తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తూ.. ప్రస్తుతం 13వ క్రస్ట్ నుంచి ఏపీ పరిధిలో మిగతా భాగమంతా తెలంగాణ పరిధిలో ఉన్నది. తమ పరిధిలో ఉన్న ప్రాజెక్టును ఏపీ బలవంతంగా ఆక్రమించిందని తెలంగాణ కేంద్రానికి ఫిర్యాదు చేయడం వంటి పరిణామాలతో ఎన్నికల సమయంలో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఈ క్రమంలో సమయంలో కేంద్ర బలగాలు రంగ ప్రవేశంతో కాస్త ఉద్రికత్త తగ్గింది. ఆ విషయంలో కేంద్ర హోం శాఖ, జలవనరుల శాఖలు రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి, కృష్ణా బోర్డుకు చెందిన ఇద్దరు అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన కూడా చేశారు. ఐతే ఏపీ పునర్వ్యవస్థీకణ చట్టం ప్రకారం సాగర్ నిర్వహణ తెలంగాణే చూస్తుందని, కాబట్టి వెంటనే ప్రాజెక్టును అప్పగించాలని తెలంగాణ కేంద్రానికి వరుస లేఖలు రాసింది. కేంద్ర హోంశాఖ సూచించిన విధంగా 2023 నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితిని కొనసాగేలా చూడాలని కోరింది.



# ఆరోగ్యకేంద్ర భవనాన్ని పూర్తి చేసి
# రోగులకు అందుబాటులోకి తేవాలి

### బిజెపి జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి

### అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు

**చౌటుప్పల్, డిసెంబర్ 28(వార్తా వేదిక సూర్య):** అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని అక్షరమే పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తేవాలని బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, మున్సిపల్ కౌన్సిలర్ ఆలే నాగరాజు లు డిమాండ్ చేశారు.

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో దామెర గ్రామపంచాయతీ పరిధిలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవణమును శనివారం బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా చిరంజీవి, నాగరాజు లు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణం పనులను గత 11 సంవత్సరాల క్రితం చేపట్టి ఇప్పటికీ పూర్తి పూర్తి చేయలేదన్నారు. గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతమిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఆచరణలో చూపించడం లేదన్నారు. అందుకు నిదర్శనమే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనము అని వారు అన్నారు. వైద్యులు, సహాయక సిబ్బంది నియమించబడి తంగడిపల్లిలోని పాత గ్రామపంచాయతీ భవనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తాత్కాలికంగా అరకొర వసతులతో నిర్వహిస్తున్నారని, అక్కడ పూర్తిస్థాయిలో సదుపాయాలు లేవని, ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు కేటాయించి భవన నిర్మాణాన్ని పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనము ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లయితే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని చిరంజీవి, నాగరాజు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, పార్టీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, బత్తుల జంగయ్య, ఉడుగు వెంకటేశం, బత్తుల జనార్ధన్, చికూరి వెంకటేశం, తూర్పునూరి లక్ష్మణ్, బత్తుల రాజశేఖర్, తోకల సాయి, బొలెమోనీ శ్రీశైలం, చికూరి సాయిరాం, జిట్ట ముత్యం, ఊదరి రాజకుమార్, ఎల్లంకి రవి తదితరులు పాల్గొన్నారు.

# గేయం

**పల్లవి:** పిల్లలం బడి పిల్లలు
వెన్నెల వెలుగుల దివ్వెలం



1.చరణం :
దేశ ప్రగతికి పునాదులం
శాస్త్ర ప్రగతికి కలాంలం
దేశ సేవకు గులాంలం
మాతృభూమికి సలాంలం || పిల్లలం ||

2. చరణం:
ధైర్యంలో ఆంధ్రకేసరులం.
శౌర్యంలో సుభాష్‌లం.
ఆదర్శంలో వివేకానందులం
ఆశయంలో ఆజాదులం. || పిల్లలం ||

3. చరణం:
క్రమశిక్షణకు దాసులం
కర్తవ్యానికి దీక్షులం
ప్రగతి పథంలో ప్రథములం
విజయానికి దిక్సూచులం. || పిల్లలం ||

4.చరణం :
మానవత్వంలో మహాత్ములం
దాతృత్వానికి విధాతలం
శాంతి వనంలో కపోతలం
స్నేహ గీతానికి పల్లవులం. || పిల్లలం ||



- నన్నూరి రఘుపాల్ రెడ్డి
స్కూల్ అసిస్టెంట్( తెలుగు).
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పంతంగి,
చౌటుప్పల్ మండలం.

# గవర్నమెంట్ పాఠశాలలోని వసతులపై అవగాహన కార్యక్రమం

**దేవరకొండ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని పీఏ పల్లి మండలం లోని మోడల్ స్కూల్ నందు లైబ్రరీకి పదివేల రూపాయలు సహాయం అందించగా విద్యార్థులకు క్రీడల్లో రాణించేందుకుగాను వారికి స్పోర్ట్స్ కిట్ అందజేయడం జరిగింది. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందిస్తూ విద్యార్థులు క్రీడల్లో రాణించాల్సిందిగా వారికి క్రీడలపై అవగాహన కలిగే విధంగా ఉపాధ్యాయులు కూడా చొరవ తీసుకోవాలని క్రమం తప్పకుండా పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ నిర్వహించాలని మన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు గౌరవ రేవంత్ రెడ్డి ఏదైతే మన రాష్ట్రం నుండి స్పోర్ట్స్ లో రాణించాలని దృఢ సంకల్పంతో వారు ముందుకెళు న్న క్రమాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులు అంతా పట్టుదలతో క్రీడల్లో రాణించాలని వారికి మెరుగైన స్పోర్ట్స్ సంబంధించినటువంటి సామాగ్రి అందించేందుకు ఎల్లవేళలా లైన్స్ క్లబ్ కృషి చేస్తుందని మన రాష్ట్రం నుండి ముఖ్యంగా మన మండలం నుండి ప్రపంచ స్థాయిలో క్రీడలు ఆడే విధంగా విద్యా ర్థులు రాణించాలని వారన్నారు.




అదేవిధంగా లయన్స్ క్లబ్ విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ సభ్యులు ముఖ్య అతిథులు రాసాల మదనమోహన్ రావు, శివశంకర్ రావు సింహాద్రి,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొల్లిగొర్ల కోటేష్ యాదవ్,బొల్లిగొర్ల కొండలు యాదవ్,నాగేష్,ధనంజీరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మరియు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# బాలకృష్ణ గురుస్వామిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ రాజు

**చౌటుప్పల్, డిసెంబర్ 28(వార్తా వేదిక సూర్య):** కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గో రక్షకోసం మహా పాదయాత్ర చేస్తున్న బాలకృష్ణ గురుస్వామి ఈనెల 25వ తేదీన చౌటుప్పల పట్టణ కేంద్రానికి వచ్చిన సందర్భంగా అనుకోకుండా స్వస్థతకు గురిఅయ్యి తంగడపల్లి రోడ్డులోని కింగ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలు సుకున్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శనివారం ఆస్పత్రికి వెళ్లి బాలకృష్ణ గురుస్వామి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలు సుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు బొబ్బిళ్ళ మురళి, కాంశెట్టి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, చిలువేరు కృష్ణ పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## అస్వస్థతకు గురైన బాలకృష్ణ గురుస్వామిని ఆసుపత్రిలో పరామర్శించిన బిజెపి నాయకులు

**చౌటుప్పల్, డిసెంబర్ 28(వార్తా వేదిక సూర్య):**
గో రక్షణ కోసం కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తూ చౌటుప్పల్ పట్టణానికి చేరుకోగానే అస్వస్థత గురై స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలకృష్ణ గురుస్వామి ని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవుపై ఉన్న మమకారంతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బాలకృష్ణ గురుస్వామి పాదయాత్ర చేయటం నిజంగా గర్వించదగ్గ విషయమని, గోవును కాపాడుకున్నప్పుడే భూసారము, పర్యావరణము, ఆరోగ్యము బాగుంటాయని తెలియజేస్తూ బాలకృష్ణ గురుస్వామి పాదయాత్ర చేయడం శుభ పరిణామం అన్నారు. బాలకృష్ణ గురుస్వామి ఆరోగ్యం తొందరగా కోలుకొని తన లక్ష్యం వరకు పాదయాత్ర చేయాలని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు బాలకృష్ణ పై ఉండాలని వేడుకుంటున్నామని మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఆలె చిరంజీవి, ఊడుగు యాదయ్య, బత్తుల జంగయ్య, ఊడుగు వెంకటేశం, దిండు భాస్కర్, పబ్బు వంశీ, చీకూరు వెంకటేశం, భత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

### చౌటుప్పల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి

### ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

**చౌటుప్పల్, డిసెంబర్ 28(వార్తా వేదిక సూర్య):**
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని చౌటుప్పల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటి లక్కా రం 8 వ, వార్డు కు చెందిన నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యత తో మానవతా దృక్పథం తో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబ సభ్యులకు ఎవరికి ఏ అపద వచ్చిన కూడా అందరూ కలిసి ఆ కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు అన్నారు, ఈ



సందర్భంగా కాలు సర్జరీ చేసుకున్న (1)ఎర్ర వీరయ్య గారికి 6000 మరియు పక్షవాతానికి గురైన (2)గ్యారమారయ్య గారికి 6000 మరియు ఇటీవలే మృతి చెందిన భవన కార్మిక సంఘం కార్మికుడు (3)సాట్ల బాలయ్య కుటుంబానికి 6000 ఆర్థిక సహాయం కాంగ్రెస్ పెద్దల సహకారంతో నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్ర సేన రెడ్డి 8వ వార్డ్ కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ మరియు మాజీ MPTC% కాసర్లా శ్రీనివాస్ రెడ్డిగారు మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబుగారు మరియు గుండేబోయిన నరసింహ గుండెబోయిన ఐలయ్య గోపనబోయిన మహేష్ యాదవ్ ఎర్ర శంకర్ బద్రి బాలరాజ్ నారగోని శంకరయ్య కడుపు ఉపేందర్ ఎర్ర దిలీప్ ఎర్ర చింటూ ఎర్ర శ్రీధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పందెం, లాంగ్ జంప్‌లో రాణించిన విద్యార్థిని అభినందించిన రామకృష్ణారెడ్డి

**గండిపేట్, డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిభ గలిగిన క్రీడాకారులను గుర్తించేందుకు సీఎం కప్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టడం జరిగిందని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి హరినాథ్ రెడ్డి 600 మీటర్ల, వంద మీటర్ల రన్నింగ్ రేస్, లాంగ్ జంప్లో జిల్లా స్థాయి పోటీలో మొదటి బహుమతి సాధించాడు. శనివారం హరినాథ్ రెడ్డిని కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని మెరుగు పరిచేందుకు అవకాశాలను కల్పిస్తుందని అన్నారు.ఈ అవకాశాన్ని నేటి క్రీడాకారులు సద్వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, బుద్దోలు శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, గంగాధర్, శ్రావణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







# దక్కన్ శబరిపీఠంలో.. మిన్నంటిన అయ్యప్పస్వామి భక్తుల శరణుఘోషలు

### కేరళ రంజిత్ తాంత్రిచే శాస్త్రోక్తంగా మహామండల ఏకశిల పదునెట్టాంబడి పూజ.

### మెట్లపూజ తిలకించడానికి వందలాదిగా తరలి వచ్చిన భక్తులు.

### భక్తపారవశ్యమైన కాటేదాన్ మణికంఠ హిల్స్ అయ్యప్ప ఆలయ పరిసరాలు



**గండిపేట్,డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):**
కాటేదాన్ కొంగనెల్లి కొండ స్వామియే శరణం అన్న భక్తుల శరణుఘోశలతో మిన్నంటింది. మణికంఠ హిల్స్ లోని దక్కన శబరిపీఠం భక్త జనసంద్రంగా మారింది.

శబరిమల వెళ్లలేని భక్తులకు ఇక్కడే తన దర్శనమిచ్చాడు అక్కడి నిజరూపంతో ఆ అయ్యప్పస్వామి. దక్కన్ శబరిమలగా పేరు గాంచిన కాటేదాన్ అయ్యప్ప దేవాలయంలో ఆలయ అనవాయితీ పరంపరలో భాగంగా శుక్రవారం మహా మండల పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తి,శ్రద్ధలతో కూడిన నిష్టతో చేపట్టారు. తెల్లవారు జామున 5.30 గంటలకు గణపతిహోమంతో మండల పూజ క్రతువు ప్రారంభం అయింది. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామివారికి నెయ్యాభిషేకాలు, బస్మాభిషేక పూజలను వందలాదిగా తరలి వచ్చిన దీక్షలో ఉన్న స్వాములతో పాటు



సాధారణ భక్తులు జరిపించారు.అలంకార ప్రియుడైన శ్రీఅయ్యప్ప మూలవిరాట్ దేదీప్యమానంగా బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో అలకరించారు. దాంతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు మణికంఠుని దర్శించడానికి బారులు తీరారు. సాయంత్రం ఆరు గంటల నుంచి మండల పూజలో ప్రధాన ఘటం అయిన ఏక శిల పదునెట్టాంబడి( పద్దెనిమిది మెట్లు ) పూజా మహొత్సవాన్ని సేవా సమితి ప్రతినిధులు, గురుస్వామి సంకూరి జయప్రకాష్ బృంధంచే శబరిమలలో జరిపే విధంగా శుక్రవారం రాత్రి దక్కన్ శబరిపీఠంలో వందలాది భక్తజనం స్వామియే శరణం అన్న వేడుకోలు నడుమ కేరళ నుంచి ప్రత్యేకంగా ఆహ్వానించిన రంజిత్ తాంత్రీ స్వామి మండల మహాపడి పూజ నిర్వహించారు.

మాలాధారణ చేసిన స్వాములతో పాటు సాధారణ భక్తులు పడిపూజ కనులా వీక్షించి స్వామియే శరణం అంటూ ఆ అయ్యప్పను వేడుకున్నారు. అనంతరం ఆలంకారప్రియుడిగా దర్శినమిచ్చిన స్వామి వారి మూలవిరాట్ దర్శింకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యలో రాముగౌడ్ బృంధం ఆలపించిన భజనగీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్, ప్రేమ్ గౌడ్, కాశి గారి యాదగిరి నేత, సారంగ రవి కుమార్, వెంకటేష్, నర్సిరెడ్డి, బస శ్రీనివాస్ నేత,అంజి, అర్థం శ్రీనివాస్, సిరంగి బుచ్చయ్య, వివేక్, సోమ శ్రీనివాస్, మాదవరెడ్డి, రంగ రవీందర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలలో భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా మండల మహా పడిపూజ

### పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్,డిసెంబర్28 (వార్త వేదిక సూర్య):**
అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కాటేదాన్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మండల మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.





స్వాములు శబరిమలై యాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి గురుస్వామి, వెంకటేష్ గురుస్వామి, రమేష్ గురుస్వామి, కొండల్ గురుస్వామి, రవి కుమార్ గురుస్వామి, సేవాసమితి సన్నిధానం స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# శతక్కొట్టిన విశాఖ కెరటం నితీష్



- శహభాష్..నితీష్ అంటూ ప్రశంసలు
- ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ 25 లక్షల నజరానా
- చంద్రబాబు ప్రశంసల జల్లు
- మెచ్చుకున్న సచిన్ టెండూల్కర్
- లేచి నిలబడి చప్పట్లు కొట్టిన సహచరుడు
- విశాఖ కుర్రోడికి నీరాజనం

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** మెల్‌బోర్న్ మైదానంలో విశాఖ యువ కెరటం పడిలేచింది. భారత్ కష్టాల్లో కూరుకుపోయిన సమయంలో.. విశాఖ యువ క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డి ఆసీస్‌పై జరిగిన టెస్టులో విరుచుకుడి, ‘శతక్కొట్టి’న వైనం తెలుగువారిని తెగ సంతోషపెట్టింది. సచిన్ తర్వాత అతి చిన్న వయసులో సెంచరీ సాధించిన మూడవ క్రికెటర్‌గా రికార్డు సృష్టించిన నితీష్ .. ఆసీస్‌పై చెలరేగిన దృశ్యాలను దగ్గరుండి చూసిన తండ్రి ఆనందానికి అవధుల్లేవు.

ఇక ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని చిన్ని విశాఖ యంగ్ క్రికెటర్ నితీష్ ప్రతిభకు ప్రోత్సాహకంగా, 25 లక్షల రూపాయల నజరానా ప్రకటించగా.. ముఖ్యమంత్రి చంద్రబానాయుడు, యువకెరటం నితీష్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. నితీష్ ప్రతిభ యువ క్రీడాకారులకు స్ఫూర్తి అన్నారు. సచిన్ సైతం నితీష్ ప్రతిభ తననెంతో ఆకట్టుకుందన్నాడు. ఇక నితీష్ మైదానం నలుచెరుగులా పరుగుల ప్రవాహం కురిపించి, సెంచరీ పూర్తి చేసిన వెంటనే.. కెప్టెన్ సహా జట్టు సహచరులంతా లేచి నిలబడి చప్పట్లు కొట్టి నితీష్‌ను అభినందించారు.

మెల్‌బోర్న్‌లో జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో విశాఖయు కెరటం నితీశ్ కుమార్ రెడ్డి శతకం సాధించాడు. భారత జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో 176 బంతులు ఎదుర్కొని 105 పరుగులు సాధించాడు. ఇందులో 10 ఫోర్లు, 1 సిక్సర్ ఉన్నాయి. స్కాట్ బోలాండ్ ఓవర్‌లో బౌండరీ కొట్టి తనదైన శైలిలో శతకం పూర్తి చేసుకున్నాడు.అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో నితీశ్ కుమార్ రెడ్డికి ఇదే తొలి సెంచరీ.

టీమిండియా ఆటగాళ్లు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఇతర ప్లేయర్లు అందరూ నిలబడి చప్పట్లు కొట్టారు. నితీశ్ కుమార్ రెడ్డిను అభినందిస్తూ, స్టేడియంలోని ప్రేక్షకులు కూడా చప్పట్లు కొట్టారు. ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ నమోదు చేసిన అతిపిన్న భారత క్రికెటర్లలో



ఒకడిగా నితీశ్ కుమార్ రెడ్డి నిలిచాడు. 21 సంవత్సరాల 216 రోజుల వయసులో నితీశ్ శతకం నమోదయింది. అతడి కంటే ముందు సచిన్ టెండూల్కర్ (18 ఏళ్ల 256 రోజులు), రిషబ్ పంత్ (21 సంవత్సరాల 92 రోజులు) ఉన్నారు.నితీశ్ కుమార్ రెడ్డి సెంచరీపై తండ్రి ముత్యాల రెడ్డి భావోద్వే గానికి గురయ్యారు. మైదానంలోనే ఉన్న ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఆడమ్ గిల్‌క్రిస్ట్‌తో మాట్లాడుతూ ఆనంద బాష్పాలు కార్చారు.

“మా కుటుంబానికి ఇది చాలా ప్రత్యేకమైన రోజు. మా జీవితంలో ఈ రోజుని ఎప్పటికీ మర్చిపోలేము. నా కొడుకు 14-15 సంవత్సరాల వయసు నుంచే చక్కగా ఆడుతున్నాడు. ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. నాకు ఇది చాలా ప్రత్యేకమైన అనుభూతి” అని అన్నారు. కాగా, నితీశ్ కుమార్ 99 పరుగుల వద్దకు చేరుకున్నప్పుడు భారత జట్టు 9 వికెట్లు కోల్పోయినప్పుడు ఎలా అనిపించిందని ప్రశ్నిం చగా, చాలా టెన్షన్ పడ్డానని తండ్రి ముత్యాలరెడ్డి చెప్పారు.



## గోదారి గట్టుకి 50 మిలియన్ వ్యూస్

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా చుట్టూ ఎక్సయిట్మెంట్ నెక్స్ట్ లెవెల్ చేరుకుంది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మించిన 'సంక్రాంతికి వస్తున్నాం' ఈ సంక్రాంతి కానుకగా జనవరి 14న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సినిమా ఇప్పటికే మ్యూజికల్ ప్రమోషన్స్‌తో సంచలనం సృష్టించింది, మొదటి రెండు పాటలు సెన్సేషనల్ హిట్‌గా నిలిచాయి. వెరీ ట్యాలెంటెడ్ భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు సాంగ్ రమణ గోగుల మధు ప్రియ ప్లజెంట్ వోకల్స్, భాస్కరభట్ల ఆకట్టుకునే సాహిత్యంతో మెస్మరైజింగ్ మెలోడీగా నిలిచింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య బ్యూటీఫుల్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేసే పాట ఫ్యాన్స్ లో ఇన్‌స్టంట్ ఫేవరేట్ హిట్ గా నిలిచింది. గోదారి గట్టు వెంకటేష్ కెరీర్‌లో ఫాస్టెస్ట్ రికార్డ్ సాధించింది, సీనియర్ హీరోలలో కేవలం3 వారాల్లోనే 50 మిలియన్ వ్యూస్‌ను రీచ్ అయిన ఫాస్టెస్ట్ సాంగ్‌గా నిలిచింది. ఈ ట్రాక్ పాపులారిటీ సోషల్ మీడియా సంచలనంగా మార్చింది, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో, అభిమానులు, ఇన్ఫ్లూయెన్సర్స్ రొమాంటిక్ నంబర్‌పై వారి వోన్ టేక్ ని షేర్ చేస్తున్నారు.



## 'మ్యాడ్ స్క్వేర్' నుండి రెండవ గీతం

'మ్యాడ్ స్క్వేర్' చిత్రం కోసం తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. 2023లో విడుదలైన మ్యాడ్ మొదటి భాగం సంచలన విజయం సాధించడంతో, కేవలం ప్రకటనతోనే రెండవ భాగంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా 'మ్యాడ్ స్క్వేర్' ప్రచార చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా 'మ్యాడ్' విజయంలో సంగీతం కీలక పాత్ర పోషించింది. దీంతో 'మ్యాడ్ స్క్వేర్' పాటలపై ప్రేక్షకుల్లో ఎంతో ఆసక్తి ఉంది. 'లడ్డు గాని పెళ్లి' అంటూ ఈ చిత్రం నుంచి విడుదలైన మొదటి గీతంకి విశేష స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతంగా 'స్వాతి రెడ్డి' అంటూ సాగే పాటను విడుదల చేసింది చిత్ర బృందం. 'లడ్డు గాని పెళ్లి' తరహాలోనే విన్న వెంటనే కట్టిపడేసేలా ఎంతో ఉత్సాహంగా ఈ గీతం సాగింది. మొదటి భాగంలో 'కళ్ళజోడు కాలేజ్ పాప' వంటి బ్లాక్ బస్టర్ పాటతో ఒక ఊపు ఊపిన భీమ్స్ సిసిరోలియో, 'స్వాతి రెడ్డి'తో మరోసారి తన సత్తా చాటారు. రాబోయే రోజుల్లో ఈ పాట తెలుగునాట ఒక ఊపు ఊపడం ఖాయంగా చెప్పవచ్చు.

## అనుపమకి అంత చిరాకా




పదేళ్ల క్రితం సినిమా ఇండస్ట్రీలో మలయాళ మూవీ 'ప్రేమమ్'తో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. ఈ పదేళ్ల కాలంలో మలయాళం, తెలుగు, కన్నడం, తమిళ్ భాషల్లో సినిమాలు చేసి అన్ని సౌత్ భాషల్లోనూ అభిమానులను సొంతం చేసుకున్నారు. ఉంగరాల జుట్టుతో వావ్ అనిపించే అందం ఈ అమ్మడి సొంతం. నటనతోనూ ఈ అమ్మడు మెప్పించిన విషయం తెల్సిందే. టాలీవుడ్‌లో యంగ్ హీరోలకి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా పేరు దక్కించుకున్న ఈ అమ్మడు గత కొంత కాలంగా లేడీ ఓరియంటెడ్ సినిమాలను చేస్తూ మంచి పేరు సొంతం చేసుకుంటూ ఉంది. ఆకట్టుకునే అందం, పాత్రల ఎంపిక విషయంలో కాస్త తెలివి చూపించడం ద్వారా పదేళ్లు అయినా ఇండస్ట్రీలో వరుస సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. దాదాపుగా 16 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందాల ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ ఆ ఫోటోల్లో ఎక్కువ శాతం ఇష్టం లేకుండానే తీయించుకున్న ఫోటోలుగా చెప్పుకొచ్చింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ తనకు ఫోటో షూట్స్ అంటే ఇష్టం ఉండదని చెప్పుకొచ్చింది. సినిమా ప్రమోషన్స్ కోసం ఇంటర్వ్యూలు అంటూ కెమెరా ముందు కూర్చోబెడతారు. అప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. పదే పదే అవే ప్రశ్నలతో చాలా సార్లు చిరాకు తెప్పించిన సందర్భాలు ఉన్నాయి అంది. హీరోయిన్స్ అన్నప్పుడు అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తో సోషల్ మీడియాలో కన్నుల విందు చేయాల్సి ఉంటుంది. అంతే కాకుండా ఎప్పుడూ వార్తల్లో ఉండాలి అంటే ఏదో ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆ రెండు అంటే తనకు చిరాకు అంటూ చెప్పడం విడ్డూరంగా ఉంది. ఆమెకు ఆ రెండు అంటే చాలా చిరాకు అయినా సినిమాల ప్రమోషన్స్ కోసం ఇంటర్వ్యూలు ఇవ్వడం, ఫోటో షూట్స్ ఇవ్వడం రెగ్యులర్‌గా చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె తన మనసులో మాట బయట పెట్టడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ముందు ముందు ఆమెను ఇంటర్వ్యూలు చేసే వారు కాస్త ఆలోచించాల్సి ఉంటుంది.

## "నింద"కి అంతర్జాతీయ స్ట్రీమింగ్‌కి ఆమోదం

వరుణ్ సందేశ్ హీరోగా వచ్చిన థ్రిల్లర్ నింద ఇప్పటికీ ట్రెండ్ అవుతూనే ఉంది. ఈ చిత్రం ఇప్పుడు ఎమిరేట్స్, మలేషియన్ ఎయిర్‌లైన్స్‌లో ప్రసారం చేయడానికి ఆమోదించారు. దీంతో అంతర్జాతీయ ప్రేక్షకులకు విస్తరించబోతోంది. సెప్టెంబర్ 6న ఈటీవీ విన్‌లో విడుదలైనప్పటి నుంచీ ట్రెండ్ అవుతున్న ఈ మూవీ ఇప్పటికే 35 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ మినిట్స్ క్రాస్ చేసింది. యదార్థ సంఘటనల ఆధారంగా నింద మూవీని ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ జగన్నాథం దర్శకత్వం వహించి, నిర్మించారు. గ్రిప్పింగ్ కథనంతో అందరినీ ఆకట్టున్నారు. ఈ సినిమాలో అన్నీ, శ్రేయ, తనికెళ్ల భరణి, భద్రం వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు.





## జనవరి 3న వచ్చేస్తున్న 'పా.. పా..'

తమిళ బ్లాక్ బస్టర్ మూవీ 'డా..డా' మూవీ తెలుగులో 'పా.. పా..' టైటిల్‌తో జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై, నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. జనవరి 3న ఈ మూవీ ఆంధ్ర, తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా థియేటర్‌లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల డైరెక్టర్ మారుతి విడుదల చేసిన 'పా.. పా..' మూవీ ట్రైలర్‌కు భారీ రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. గత ఏడాది తమిళంలో విడుదలైన 'డా..డా' మూవీ సెన్సేషనల్ హిట్ సాధించింది. కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా, డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన 'డా..డా' చిత్రం తమిళ ఆడియన్స్‌ని విపరీతంగా ఆకట్టుకుంది. కోలీవుడ్ ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్‌లకు కాసుల వర్షం కురిపించింది. అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు 30 కోట్లు వసూళ్లు సాధించి బ్లాక్ బస్టర్ విజయాన్ని నమోదు చేసుకుంది. హార్ట్ టచ్ అయ్యే పాటలు ఈ సినిమాకు మరో హైలైట్ అని చెప్పుకోవచ్చు. ఒకప్పటి పాపులర్ సాంగ్స్ మాదిరిగానే ఈ సినిమా పాటలు స్థిరస్థాయిగా నిలిచిపోవడం ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది.



## "డ్రింకర్ సాయి" యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణ పొందడం సంతోషం : మూవీ టీమ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విడుదలైన అన్ని చోట్ల విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. "డ్రింకర్ సాయి" సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ బసవ రాజు శ్రీనివాస్ మాట్లాడుతూ - నేను ఈ మూవీకి ప్రొడ్యూసర్ అయినా ఫస్ట్ టైమ్ మీడియా ముందుకు వస్తున్నాను. భారత సేవా సహకార ఫోరమ్ అనే సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా. లాక్ డౌన్ లో నేను చేసిన సేవలకు మాస్క్ మ్యాన్ ఆఫ్ ఇండియా అనే అవార్డ్ వచ్చింది. పద్మశ్రీ పురస్కారానికి ఫైనల్ లిస్ట్ దాకా నా పేరు వెళ్లింది. ఇలాంటి నేపథ్యమున్న నేను డ్రింకర్ సాయి టైటిల్ తో సినిమా చేసినప్పుడు కొందరు మిత్రులు సందేహాలు వెలిబుచ్చారు. కానీ ఈ సినిమా ద్వారా ఒక మంచి సందేశాన్ని ఇస్తున్నామని వారికి చెప్పాను. మంత్రి శ్రీధర్ బాబు మా మూవీ పోస్టర్ లాంఛ్ చేశారు. డ్రింకర్ సాయి సినిమాకు మంచి వసూళ్లు వస్తున్నాయి. మేము పెట్టిన పెట్టుబడి సేఫ్ అయ్యింది. లాభాలు కూడా వస్తాయి. అయితే వీటన్నింటికంటే ఒక మంచి సందేశాత్మక సినిమా చేశామనే సంతృప్తి ఉంది. డైరెక్టర్ కిరణ్ ను సెట్‌లో చూశాను. ఎంతో డెడికేటెడ్ గా, ప్రతిభావంతంగా పనిచేశాడు అన్నారు.

## గోల్డెన్ స్టార్ గణేష్‌తో కోలాబ్రేట్ అయిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

శాండల్‌వుడ్ గోల్డెన్ స్టార్ గణేష్, తన మూవీ కృష్ణం ప్రణయ సఖి-ఇటీవల 100 రోజులు జరుపుకున్న థియేట్రికల్ బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్నాడు. ఇప్పుడు ఆయన తన అభిమానులకు ఎక్సయిటింగ్ వార్తను అందించారు. గణేష్ అప్ కమింగ్ కన్నడ చిత్రం చ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ49 కోసం ప్రతిష్టాత్మకమైన తెలుగు నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కోలాబ్రెట్ అవుతున్నారు. కార్తికేయ 2, వెంకీ మామ, ఓ బేబీ, ధమాకా న్యూ-సెన్స్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందించిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుగు చిత్ర పరిశ్రమకు గణనీయమైన సహకారం అందించింది. చపీపుల్ మీడియా ఫ్యాక్టరీ49తో, వారు గణేష్ లీడ్ రోల్ లో గొప్ప సినిమాటిక్ ఎక్సపీరియన్స్ అందించడం ద్వారా కన్నడ సినిమా పట్ల తమ నిబద్ధతను చాటారు. టీజీ విశ్వ ప్రసాద్ నేతృత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ హై క్యాలిటీ స్టోరీ టెల్లింగ్, అత్యాధునిక నిర్మాణం ద్వారా కన్నడ సినిమాను మరో లెవల్ కి తీసుకువెళ్ళడానికి అంకిత భావంతో ఉన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**